REGD. NO. M 3152

27-2-53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 9 |
|---|---|---|

## కొడవలూరు చెరవు భూములు

### హైకోర్టులో రాజకీయ బాధితులు దావావేస్తారా ?

కొడవలూరు చెరువు భూములకు సంబంధించి, మద్రాసు ప్రభుత్వం చేసిన క్రొత్త వుత్తర్వుమీద ఇరవైనలుగురు రాజకీయ బాధితుల తరపున మద్రాసు హైకోర్టులో దావా వేయబడ వచ్చునని తెలుస్తున్నది.

# కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణం జరుగుతుందా?

## రక్షణశాఖకు కట్జూ; విదేశాంగశాఖకు విజయలక్ష్మి సంభవమా ?

రక్షణ శాఖామంత్రిగా వుండిన శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ మరణంతో, కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణం జరుగవచ్చని రాజకీయ వర్గాలు వూహిస్తున్నవి.

ఢిల్లీనుండి వెలువడే 'కామర్స్ అండ్ ఇండస్ట్రీ' అనే వారపత్రిక మంత్రివర్గంలో జరుగనున్న మార్పులనుగూర్చి ఒక వూహాగానం ప్రకటించింది.

ఇప్పుడు ఆహారశాఖను నిర్వహిస్తున్న రఫీ అహమ్మద్ కిద్వాయ్ రక్షణ శాఖవంటి బాధ్యత కలుగల శాఖను యివ్వమని కోరుతున్నాడట. ఇదే యదార్థమైతే, కేంద్ర ప్రభుత్వ పునర్నిర్మాణం తప్పనట్టే భావిస్తున్నారు.

నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు లేబరు మంత్రిగా వి. వి. గిరిని వ్యతిరేకిస్తున్నారట. పునర్నిర్మించబడే మంత్రివర్గంలో వాణిజ్య పారిశ్రామిక మంత్రిగా వున్న టి. టి. కృష్ణమాచారికి స్థానం వుండకుండా పోవచ్చు. ఇతనిపై లెక్కలేనన్ని ఫిర్యాదులు కేంద్ర ప్రభుత్వానికి చేరాయట. ఎన్నో పత్రాలకు గుత్త వ్యాపారులుగా వుండే యిలాంటి వారికి బాధ్యతవహించిన పోర్టుపోలియోలు అప్పగిస్తే పరిపాలన ఎట్లా వుంటుందో చెప్పండి.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిపోయిన తర్వాత ముఖ్యమంత్రిగా వున్న రాజగోపాలాచారి తిరిగా కేంద్రానికిరాక తప్పదనికూడా అంటున్నారు. ఇది సంభవిస్తే, యిదివరలో తాను నిర్వహించిన హోంశాఖనే తిరిగా ఆయన కోరవచ్చు.



ప్రధాని నెహ్రూ రక్షణశాఖకు దివాన్ సహాయుడిని, సమర్థుడైన వ్యక్తిని వెతుకుతున్నాడట. త్రివేది, బాజ్‌పాయ్ పేర్లు వినబడుతున్నా, ప్రధానిదృష్టి కాట్జూమీద మాత్రం వున్నాడట. త్రివేది, బాజ్‌పాయ్‌లను మంత్రివర్గంలోకి తీసుకోడం కాంగ్రెస్ వాదులకు సుతరామూ ఇష్టంలేదట.

అసలు త్రివేది, నిర్మాణంతోటే కొద్దికాలమైనా అధ్యక్షుని పేరుతో ఆంధ్రలో జరుగనున్న పరిపాలనకు, అధిపతి కాగలడనేది నిర్ధారితమై వుందట.

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శులలో ఒకరైన బల్వంతరాయ్ మెహతాకు స్టేట్ శాఖ అప్పగించవచ్చునట. స్టేట్, హోంశాఖలు రెండూ యిప్పుడు ఒకరికిందనే వున్నాయి. పునర్నిర్మాణంలో అవిరెండూ వేరుచేయబడవచ్చునట. ఏమైనా పునర్నిర్మాణంలో ఏకాకి దగిన మంత్రులనిమయం ప్రధానికి కలసొచ్చే ఒక్కింతకష్టే!

మరొకటికూడా రాజకీయ పరిశీలకులు ఊహిస్తున్నారు. ఇప్పటివరకు దూరంగా వుంచినా, ఈదఫా అయినా శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను విదేశాంగ మంత్రిగా నియమించకుండా వుండలేరేమోనని అంటున్నారు.

## ప్రెసిడెంటు ప్రతినిధిగా ఆంధ్రకు త్రివేది?

---

# గూడూరువద్ద ట్రంకురోడ్డు మీద దారిదోపిడి

## లారీలనాపి, కారునునిల్పి, వారిని కట్టివేసి డబ్బు, గడియారాలు, వుంగరాలు అపహరించిన దుండగులు

19-2-53 తేది రాత్రి సుమారు 12-30 గంటలప్రాంతంలో ఒక దుండగులగుంపు జి. టి. రోడ్డు-మద్రాసునుండి 86 మైలు 4వ ఫర్లాంగువద్ద అనగా గూడూరు మనుబోలు మధ్యన పంబలేటి దేవాలయంవద్ద రోడ్డుకు అడ్డముగా రాతి దబ్బాలు, వెలగాయచెట్టు పెద్దవి వేసి వచ్చే పోయే బండ్లను ఆపి బండ్లలో వున్నవారివద్ద వున్న సొమ్మును దోచుకున్నారు. దోపిడిదారులు సుమారు 8 మంది వుంటారు. వీండ్లకు గంగలు కట్టుకొని ముఖాలకు మసిపూసికొని, చేతపిచ్చువాలు, బడిసెలు, కట్టెలుపట్టుకొని వచ్చినారట. నెల్లూరువైపునుండి వస్తుండిన M. D, L. 420, M. D. L. 820 లారీలను, గూడూరువైపునుండి వస్తుండిన M. D. D. 539, M. D, D. 338 లారీలను, వెంకటగిరికి గాజులు పోయి నెల్లూరుకు తిరిగి వస్తుండిన గూడూరు సుబ్బారెడ్డిగారి M.S Z.6767 ప్లైమత్ కారును యీదోపిడి దారులు ఒక దానితర్వాత ఒకటి ఆపి ఆ బండ్లలోని డ్రైవర్లు క్లీనర్లు మున్నగువారిని సుమారు 15 మంది వీరులు గుడ్డలతో వెనుక కట్టివేసి బెదరించి ఒక్కొక్క బండిలోనివారిని ఒక్కొక్కచోటుగా దూరదూరముగా కూర్చునబెట్టి వారందరివద్ద వున్న రొఖము చేతిగడియారాలు, వేలివుంగరాలు మున్నగునవి మొత్తం సుమారు 850 రూ. విలువగలవి దోచుకున్నారు. లారీలమీద సామాను యేమీ తాకలేదు. ఈ లారీల్లో రెండు ఖాళీవి. రెండు నెల్లూరు వి. అవి నారు. చమురు డబ్బాలు, కారు డ్రమ్ములు వేసికొని పోతుండినవి. ఈ విధంగా కూర్చోపెట్టబడిన డ్రైవర్లు మున్నగువారంతా ఆయా చట్టుకు వారు మూడుగంటలు ఆ విధంగానే వున్నారు. ఆ కాలంలో, మిగత దూరదూరంగా కూర్చున్నవారంతా దొంగలేనని భయంతో ఆశ్చర్యంగా కూర్చొనియుండిరట. ప్లైమత్ కారులో వుండిన గూడూరు రామచంద్రారెడ్డిని కూడ అదేవిధంగా కట్టివేస్తుండగా - ఆ కారు డ్రైవరు వెంకోబరావు తన కట్లను ఎట్లాగో విప్పుకొని కేకలువేస్తూ గూడూరువైపు పరుగెత్తాడట. అంతటు దుండగులు పారిపోయ్యారు.

● కొంత భాగం 5వ పేజీలో

---

ఆలసింపకుడు — వేగిరపడుడు

## నూతన వధూవరులకు నూతన వస్త్రాలంకరణము ప్రప్రధానము

వివాహముహూర్తములకుగాను మంచి మంచి రకములు లెక్కకుమించి వచ్చివున్నవి — ఒక్కసారి దయచేయండి.

మావద్ద

మీకు కావలసిన బెంగుళూరు - ఆరణి - కంచివరము - పట్టు చీరెల రకాలు, కోయంబత్తూరు - మదుర - వరయూరువగైరా నూలు చీరెలు; క్రేపు - జార్జెటు - లినన్ - సిల్కు చీరెలు; జాకెట్టు రకములు క్రొత్తగా వచ్చిన సరుకులు పెండ్లిండ్లకుగాను ప్రత్యేకముగా తగ్గింపుధరలకుతెప్పించి విక్రయించుచున్నాము.

యింకా

మిల్లు చీరెలు - ధోవతులు - వాయిల్సు - గ్లాస్కో మిల్లు లుంగీలు - కోటింగులు సరసమైన ధరలకు మావద్ద లభించునని తెలుపుటకు సంతసించు చున్నాము.

★ నాణ్యమునకు - నమ్మకమునకు గ్యారంటీ ★

## రాయపరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# సుశీల పుట్టింటి గౌరవాన్ని ఏమి నిల బెట్టింది? ఎట్లా నిలబెట్టింది?

'పుట్టిల్లు' సమీక్ష

— మద్దూర్

ఆరోగ్యసూత్రాలకు వ్యతిరేకం

ఎంత విపరీతం?



'అమ్మలక్కలు' లో ఒక సన్నివేశం

# భారత స్త్రీలకు 'పుట్టిల్లు' యిచ్చే ఉత్కృష్టసందేశం ఏమీలేదు!

ఎందుకు చూపించారో?

స్త్రీజాతికి - ఏదీ సందేశం?

కావ్యసంగీతం



వి. యస్. రెడ్డి



'అమ్మలక్కలు' లో ఒక సన్నివేశం

# కాంచనమాలను రంగంలోకి తేవడానికి ప్రయత్నం

# పౌరాణిక చిత్రాలలో దేవుడులాగా నేటిచిత్రాల్లో రక్షా సాక్షాత్కారం

# ★ ప్రశ్నోత్తరావళి ★

# గూడూరు ప్రజలు ఇచ్చినడబ్బు ఏమైంది?

## జనవరిలో శివరావు అధ్వర్యాన జరిగిన ప్రదర్శనం పసాలు

## ఎవరెస్ట్ ఆస్ బెస్టాస్

సిమెంట్ బిగ్‌సిక్సు మరియు టాఫర్డు దోరియా రేకులు - సాదారేకులు,
పైపులు మొదలగునవి కంపెనీలిస్టు ధరలకు విక్రయించబడును.

పరుచూరు సుబ్రమణ్యం,

స్టాకిస్టు - ఆస్ బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్.

టెలిఫోన్ నెం. 2. ట్రంకురోడ్డు — నెల్లూరు.


## గోతముల ఏలం

3-3-1953 తేది మంగళవారం సాయంత్రం 4 గంటలకు నెల్లూరు టవున్ కో-ఆపరేటివ్ స్టోర్సు హెడ్డాఫీసు భవనము (ఆచారివీధి) వద్ద 12,000 గోతములు (బియ్యపు ఖాళీ గోతములు 10,000 లు రెండుకేలు వంతున అయిదులాట్లు చక్కెరగోతములు 1000 ఒకలాటు గోధుమలు, జొన్నలు గోతములు 1000 ఒకలాటు. కల్లు: 7 లాట్లు. 12,000 గోతములు) బహిరంగముగా వేలం వేయబడును. పాట పెట్టదలచుకొన్నవారు రు 500-0-0 లు ధరావత్తుకట్టి పాట పెట్టవలయును (ప్రతిలాటుకు వేరుగా ధరావత్తు కట్టనవసరము లేదు) ఏలం నిబంధనలను స్టోర్సు సెక్రటరీగారి ద్వారా ఆఫీసువద్ద తెలుసుకోవచ్చును.

—సి. శ్రీనివాసులు,
ప్రెసిడెంటు.

నెల్లూరు టవున్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్,
No. V. 542.
ఆచారివీధి – నెలూరు. 22-2-53.

## టెండరు నోటీసు

నెల్లూరుతాలూకా సర్వేపల్లి గ్రామంలో వేంచేసియుండు శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి దేవస్థానములో వాహనశాల వగైరా రిపేర్లు చేయుటకు 9-3-1953 తేది సోమవారము ఉదయం 11 గంటలవరకు సీల్డు టెండర్లు దేవస్థానం ఆఫీసువద్ద తీసికోబడును. ఎస్టిమేట్లు మొత్తం రు 1617/- లు. వివరాలు ఆఫీసులో తెలిసికోవచ్చును.

—యస్. వరదారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.


## నపుంసకతైలం

అంగవరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/- లు. వి. పి. రూ 1-0-0

## గర్భనిరోధిని

అనేక కేసులందు వాడబడి, నమ్మకంగా గుణం యిచ్చినదని నిర్ధారణ అయినమందు సంతాననిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారము చేయుచున్నారు. శరీరారోగ్యమునకు ఏమాత్రం భంగంలేని 48 సంగ్రములు ప్రఖ్యాతిగలమందు స్త్రీలు బహిష్టుసమయములో సేవించిన ఇకమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/- లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం నర్సు మెడికల్‌హాల్,
ముకర్‌జీటబిల్డింగ్సు, హైదరాబాదు (దక్షిణ)









## కుష్ఠు — బొల్లి

వగైరా మేహవ్యాధి — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

వ్యాధులకు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదాశ్రమము"

గోపాలపురం : : తూర్పుగోదావరి.





## శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు.


## సోంపేట, ఇచ్ఛాపురం, టెక్కలి తాలూకాలలో ధాన్యంధరల పెరుగుదల

### అరికట్టవలసిందిగా ప్రభుత్వానికి లచ్చన్నగారి విజ్ఞప్తి

శ్రీకాకుళంజిల్లా సోంపేట, ఇచ్ఛాపురం టెక్కలి తాలూకాలలో పర్యటించిన శ్రీ గౌతు లచ్చన్నగారు ఈక్రింది ప్రకటన గావిస్తున్నారు.

అనకాపల్లి, తూర్పుగోదావరి వర్తకులు పై తాలూకాలలో విపరీతంగా ధాన్యంకొని ఎగుమతి చేయుచుంటంతో, స్థానికంగా లోటు ఏర్పడదమే గాక, పేదలకు అందుబాటులో లేనివిధంగా ధరలు పెరిగిపోయాయి. నాకు తెలిసిన దానిని బట్టి ఈమూడు తాలూకాలనుండి ఈ 45 రోజులలో కనీసం 1,50,000 బస్తాల ధాన్యం ఎగుమతై వుంటుంది. దీనితో 16 రూపాయలున్న బస్తాధర 25 నుండి 30 రూపాయల వరకు పెరిగింది. ఈపరిస్థితి ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నది.

ఆహారవిషయంలో శ్రీకాకుళంజిల్లా స్వయంపోషకమైంది. అలాంటిది ఈ ఎగుమతులవల్ల జిల్లాలో విషమపరిస్థితి ఏర్పడగలదు.

కరువు ప్రాంతాల అవసరాలు తీర్చుటకు ఉద్దేశించబడ్డ జోనల్ పద్ధతి ఈవిధంగా దుర్వినియోగపడడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే చర్యతీసుకొని, ఈ ఎగుమతులనాపి, ధాన్యం ఎగుమతైతిండికొరతవున్న ప్రాంతంలో చౌకడిపోలు విరివిగా ప్రారంభించబడాలని లచ్చన్నగారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఉపాధ్యాయులకు గవర్నమెంటు స్కేళ్ళు

### నెల్లూరు కౌన్సిల్ తీర్మానం

14 తేది శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ 1953-54 బడ్జెటును ఆమోదించింది.

మున్సిపల్ ఉపాధ్యాయులకు, యితర నౌకర్లకు గవర్నమెంటు స్కేళ్లు యిచ్చుటకు 33,500 రు. కాంక్షన్ చేశారు.

రెండు బేసిక్ స్కూళ్లు, ఆరు వయోజన విద్యాకేంద్రాలు, ఒక ప్రాథమికపాఠశాల నెలకొల్పుటకు తీర్మానించారు.

రోడ్ల నిర్వహణ, క్రొత్త రోడ్లనిర్మాణానికి రు 1,75,000 లు కాంక్షన్ చేశారు. గత ఏడు దీనికి రు 1,20,000 లు మాత్రమే ఖర్చయింది.

అంటువ్యాధుల హాస్పిటల్ అభివృద్ధికి పదివేలు, వీధిదీపాలు పెంచుటకు పదివేలు కాంక్షన్ చేశారు.

క్రొత్తగా ఒక్క రోడ్డురోలరు కొనుటకు రు 50,000 లు మంజూరుచేశారు.

## వ్యవసాయ సంస్కరణలు

కుమారప్పాకమిటీ సూచించిన వ్యవసాయ సంస్కరణలను మద్రాసు ప్రభుత్వం అమలు జరపదట. ఆంధ్రరాష్ట్ర మేర్పడనందదకు దీనికి కారణమని మంత్రి మాణిక్యవేలు చెప్పారు. ఇందులో బెజవాడ రామచంద్రారెడ్డిగారుకూడా సభ్యులు. ఇవి అమలు జరపడంవల్ల ప్రజలకు సంతోషం.

## అంతర్వాణి

★

దుర్భా రామమూర్తి ఎం. ఏ.

★

1

కవివినీవు కావ్యమనీవు కవితవీవు,
కవిని నేనని నాకింత గర్వమేల,
నీవు పలికింపకున్న పోనిమ్ము, తల్లి,
మూగనై జీవితమ్మును బుచ్చువాడ.

2

పలుకులకేమి, కోయిలలు
పల్కుటలేదె మనోహరమ్ముగా,
పలుకులకంటె తీవ్రమగు
భావరసానుభవమ్మునిమ్ము, నే
పలుకులుకట్టిపెట్టి నిను
భావనసేయుచు తన్మయుండనై
తలపులుదాటి, నీచరణ
తామరసమ్ములు ముట్టగల్గెదన్.

3

ఎఱుగను కైతవమ్ము, మది
కెంత స్ఫురించునో అంత వాక్కులం
దిఱుగొఱలేక పల్కుదును,
అద్ది కవిత్వకళన్ వెలింగి సుం
దరమగు కావ్యరూపమును
దాల్చిన ధన్యుడనౌదు, కానిచో
కొఱతవహింప, నీకరుణ
కున్ ఫలమింతని వంతనించెదన్.

4

పోతన తిక్కనాది కవి
ముఖ్యులు వ్రాసిన పుణ్యకావ్యముల్
ప్రీతి పఠింపుకొంచు, పుర
వీధుల విచ్చమునెత్తునైన నా
నీతికి ఖ్యాతికిన్ గలుగ
నేరదులోటు; భవార్తిఖిన్నమౌ
చేతము; దీనకాంతి ఏక
సించిన చాలును, మిన్నుముట్టెదన్.

5

కొందరు మెచ్చుకొందు, మఱి
కొందరు నిందయొనర్పజూతు, రీ
చందము గుర్తెఱింగిన వి
చారణశీలి ప్రతిష్ఠకోసమై
కొందలమందబోడు, తన
కున్ స్ఫురియించిన సత్యమున్ రస
స్యందముగావచించి మది
నందు నమందవినోదమోదముల్.

6

తఱుముకొలంది జీవిత మ
తథ్యము స్వాప్నికమంచుదోచు, ఈ
పరుగులు పొంగుక్రుంగులను
పట్టి మతిభ్రమణంబులంచు నే
నెఱుగుదు, గాలితో పెనగు
బేల వివేకము, గాజుపెంకులో
మెఱుగును రత్నకాంతిగ భ్ర
మించితినింతకు మందబుద్ధినై.

## పోలీస్ సంఘంకేసు

కమను నిర్బంధమంతి విడిపించ వలెన్నను చేయబల్పింతిగా మద్రాసు పోలీసుల సంఘ ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పెట్టుకున్న అర్జీని హైకోర్టు కొట్టివేసింది. రాష్ట్రీకాంతి భద్రతలకు ప్రమాదం వాళ్లే వనిని పిటీషన్లు లేని వందున ముద్దాయిలు కృంతించడం సహేతుకమేనని న్యాయమూర్తులు తీర్పులో వ్రాశారు.

# మీరు విన్నారా?

కోవూరు తాలూకాలోని ఒక హరిజన జిల్లాబోర్డు సభ్యుని (ఆయన ఎన్నికయింది దర్శి తాలూకాలోనేనండి!) అందరూమూర్ఖులని, హరిజన ఉపాధ్యాయులు కొందరు తమకంటే పై ఉపాధ్యాయులను బెదిరిస్తున్నారని, యిటీవల ఒక గ్రామంలో ఒక హరిజన ఉపాధ్యాయుడు, స్కూలుకు ఆలస్యంగా వస్తున్నందుకు హెడ్ మాస్టరు సంజాయిషీ కోరగా, ఫలాని మెంబరు (క. సి. గారు!) చెప్పినట్టు నడుచుకుంటావా, లేకపోతే బదిలీ చేయించమంటావా అని ప్రాతిమాలికంగా బెదిరించాడని, ఆ హెడ్మాస్టరు ఆ బెదిరింపు వ్రాతను భద్రంగా దాచిపెట్టి వుంచాడని, యీవిధంగా కలుగుబడివున్నా లేకపోయినా యీ సభ్యుని పేరుతో బెదిరింపబడుతూ చాలమంది ఉపాధ్యాయులు అనవసరంగా భయపడుతున్నారని, నిష్పాక్షికంగా వుండే జిల్లాబోర్డు ప్రెసిడెంటు నారాయణగారు యిలాంటి భాగవతులమాటలకు చెవియొగ్గేవాడు కాదని నెల్లూరు ప్రముఖుల్లో ఇలాంటి భయానికి గురియైన ఒక ఉపాధ్యాయునికి సమాధానంగా, ఒక పెద్ద మనిషి చెప్తుండినాడట.

◆ ◆ ◆

తెల్లవాళ్లను తోలి, రాజపాలకు ఖర్చుపెట్టుకొంటుండిన బ్రిటిష్‌వారుపోయి అయిదేళ్లయిపోయినా, వారిక్రింద తయారయిన వుద్యోగులలో ఆ మనస్తత్వం యింకా పోలేదని, అది పోతేగాని కాంగ్రెసు ప్రభుత్వాల గౌరవం దక్కదని, నెల్లూరుజిల్లాలో గవర్నరు పర్యటన సందర్భంలో గ్రామాలమీదపడి అధికార్లు చేస్తున్న నిధుల వసూళ్ళు, ఆర్భాటాలు గమనించిన ఒక వ్యక్తి, కలెక్టరాఫీసుముందు మరొకరితో అంటుండినాడట!

◆ ◆ ◆

గవర్నరు పర్యటన ఎందుకు జరిగించినా వుపకరించకపోయినా, వారి పుణ్యాన వారి రాక సందర్భంలోనైనా, వారు ప్రయాణంచేసే రోడ్లు బాగుపడుతున్నాయని. మాసిపోయిన ఆ మైలురాళ్లమొఖాన కొత్త సున్నమైనా పడుతున్నదని, ఒక పల్లెటూరువాని తన సంతోషాన్నంతా ట్రంకురోడ్డులో గం. వా. గోడ వార్తాపత్రికముందు వెలిబుచ్చుతుండినాడట!

◆ ◆ ◆

ప్రకాశంపంతులుగారి నెల్లూరు ఉపన్యాసాన్ని విమర్శించిన ఒక పత్రికకు, ఒక స్థానిక పత్రిక జవాబు చెప్పాలనుకుని, వేరేగా కాక, క్రిందామీదై, వెక్కిరించి, బోర్లబడి, దానికి సమాధానాన్ని అటకెక్కపెట్టి రంగామీద విరుచుకబడి, తన అవ్యక్తతను వెల్లడిచేసుకొన్నది అని రెండూ చదివిన ఒక పాఠకుడంటే, అసలు రహస్యం అదికాదులే అని మరో పాఠకుడు సమాధానంచెప్తే, ఆ రహస్యమేమిటోయని మొదటి పాఠకుడు తలగోకుకుంటుండినాడట.

—వార్తాన్వేషి.

---

## జిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభ

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ 28–2–53 తేది కావలిలో సభ్యుడు వెంకటరామ రామకృష్ణయ్యగారి అధ్యక్షతన అల్లూరులో జరుగుతుందని అర్గనైజరు టి సుబ్బయ్యయ్యగారు తెలియజేస్తున్నారు.

---

## గురుకట్నము రు 116

శ్రీ తెజవాడ రామచంద్రారెడ్డి గారి పుత్రులు ఓబులురెడ్డి గారికిని, పార్లపల్లి అడపాల కృష్ణారెడ్డిగారి పుత్రిక ఈశ్వరమ్మ గారికిని, గత 31 తేదిని జరిగినవివాహసందర్భమున శ్రీ కస్తూరిదేవి విద్యాలయమునకు వధువు పక్షమున శ్రీ యారబోలు సుబ్బరామిరెడ్డిగారు రు 116 లు గురుకట్నముగా నొసంగినందులకు మిక్కిలి కృతజ్ఞులము.

---

## లఘు విమర్శలు

(4 వ పేజీ తరువాయి)

పాకిస్థాన్‌లో ప్రభుత్వం ప్రజానిశ్వాసాన్ని ఎంతగా కోల్పోయిందీ యిటీవల పాకిస్థాన్ సోషలిస్టు నాయకుడు మహామ్మద్ యూసఫ్ ఖాన్, మరికొందరు చేసిన ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి.

ఒక్క సరిహద్దు గాంధి అబ్దుల్ గఫార్ ఖాన్ విషయంలోనే, పాకిస్థాన్ ప్రభుత్వానికి వున్న యీ భయం బయటపడుతుంది. గఫార్ ఖాన్‌ను విడుదలచేస్తే ప్రజలు ఆయన్ను తరిస్తారనే గుండెదడ నేటి పాకిస్థాన్ పరిపాలకులను తొలపోలేదు. ఆకారణంవల్లనే రాజ్యాంగాన్ని పూర్తిచేయలేదు, ఎన్నికలవిషయం తలపెట్టడం లేదు. కేవలం ఇండియాపట్ల విద్వేషాన్ని రగుల్కొల్పి, ప్రజల దృష్టిని దానిపై మరలించి, తాము పరిపాలన సాగించాలని నదీముద్దీనీయుల కోరిక. ఆ కోరిక కలకాలం కొనసాగదు. ప్రభుత్వ వ్యతిరేక పార్టీలు పాకిస్థాన్‌లో బలపడుతున్నాయి. ఎన్నికలనేవి స్వేచ్ఛగా జరిగితే, నేటి ప్రభుత్వం కూలిపోతప్పదు. గఫార్‌ఖాన్‌లాంటి దేశసేవకులు, స్వార్థత్యాగులు, అహింసామూర్తులు అప్పుడుగాని స్వేచ్ఛావాయువు పీల్చేఅవకాశముండదు.

---

## గూడూరు దారిదోపిడి

(మొదటిపేజీతరువాయి)

దుండగులెవ్వరో యింతవరకు చిక్కలేదు. పోలీసులు తమ శక్తికొలది చూస్తున్నారు. డి. యస్. పి గూడూరులోనే మకాం వేసి వున్నారు.

మద్రాసు, కలకత్తా రోడ్డుమీద యింతపెద్ద డెకాయిటీ జరగడం పెద్ద సాహసచర్య. ప్రయాణీకులు భీతిచెందిపోయి యున్నారు. సామాన్యంగా రొక్కం ఆస్తిపాస్తులున్నవారే యీ మార్గాన ప్రయాణము చేస్తుంటారు. కావున పోలీసులు యీ దుండగులను పట్టితేనేగాని ప్రయాణీకులకు ధైర్యం చిక్కదు. దుండగులు కేవలం అయిన 5 నిముషాలలోనే కొన్నివేల నగానట్రగల కుటుంబమున్న కారుపోటీ ఆదారిన వచ్చింది. సంఘటనకు కొంత ముందు 10 వేల రొఖము తీసికొని ఒక కారు ఆదారిన గూడూరుకు వచ్చింది. ఇటువంటి ప్రయాణీకులు పోయే దారిన దోపిడి జరిపిన దుండగులను పట్టలేని నిస్సహాయతను పోలీసు రూపకదనుకుంటాము.

—మా ప్ర. ని.

---

# జమీన్‌రైతు

## ఉగాది కానుక

★ ★ ★

డాబు డంబాలులేని రైతుబిడ్డమాదిరి

16–3–1953 తేది వెలువడుతుంది

★ ★ ★

చిత్రగుప్తుని పంచాంగం - నూతన వత్సర విశేషావళి, ఆంధ్ర ప్రముఖుల వ్యాసాలు - ఆకర్షణీయమైన ముఖచిత్రం - వ్యంగ్య చిత్రాలు అనేకమైన బొమ్మలు మా ప్రత్యేక సంచిక నలంకరిస్తాయి.


సంచిక ¼ డెమ్మీ (బుక్ సైజు)లో వుంటుంది

ప్రకటనదార్లకు మంచిఅవకాశం

వివరాలకు: మేనేజరు, జమీన్‌రైతు, నెల్లూరు

---

# విశాలాంధ్రలో 4-వ వారం విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది




నెల్లూరు మణిటాకీస్‌లో చూడండి

Edited Printed and Publishedby N.Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.